# పచ్చదనాన్ని పెంచేందుకే హరితహారం

**• ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి • కామినేని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఆక్సిజన్ పార్కులో మొక్కలు నాటిన ఎమ్మెల్యే**



ఎల్బీనగర్ కామినేని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఆక్సిజన్ పార్కులో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ విఠల్‌రెడ్డి



అన్మగల్ హయత్‌నగర్‌లో చిల్డ్రన్స్ పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, డీసీ మారుతి దివాకర్

మన్సూరాబాద్, జూన్ 19: కాలుష్యం బారి నుంచి ప్రజలను రక్షించి వారికి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకే సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టారని ఎంఆర్‌డీసీ చైర్మన్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎల్బీనగర్ కామినేని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఆక్సిజన్ పార్కులో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవంలో ఆయన పాల్గొని మాజీ కార్పొరేటర్ విఠల్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంతో పాటు భవిష్యత్ తరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. సీఎం కేసీఆర్ 2015లో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ దశల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. 230 కోట్ల మొక్కలను నాటాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకుసాగుతుందని తెలిపారు. పార్కులో ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే 26 రకాల సుమారు 36 వేల మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని డిప్యూటీ కమిషనర్లు మారుతి దివాకర్, సురేందర్ రెడ్డి, కృష్ణయ్య, బీఆర్ఎస్ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు వెంకటేశ్‌గౌడ్, ఈశ్వరమ్మయాదవ్, విశ్వేశ్వర్ రావు, రాహుల్‌గౌడ్, రాజిరెడ్డి, జక్కిడి రఘువీర్‌రెడ్డి, యాదగిరి, నాగరాజు,జగదీశ్‌యాదవ్, గాలయ్య, విజయ భాస్కర్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, రమేశ్, రాంకోటి, ఎం. యాదగిరి పాల్గొన్నారు.

**హరితోత్సవంలో పాల్గొన్న ఉప్పల**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాగోల్, కోఆపరేటివ్ బ్యాంకు కాలనీలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మొక్కలు నాటారు. పలువురు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మన్సూరా బాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మొక్కలను నాటారు. పచ్చదనం పెంపొందితేనే వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూబీడీ సిబ్బంది తేజస్వి, నాయకులు సురేశ్, హరీశ్, గోపియాదవ్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## పార్కుల అభివృద్ధితో ఆహ్లాదం, ఆరోగ్యం : ఎమ్మెల్యే

హయత్‌నగర్, జూన్ 19 : పార్కుల అభివృద్ధితో ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకర వాతావరణం ఏర్పడుతుందని ఎంఆర్‌డీసీఎల్ చైర్మన్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం డివిజన్‌లోని అన్మగల్ హయత్‌నగర్‌లో రూ.1.10 కోట్లతో నిర్మించిన తెలంగాణ దశాబ్ది పార్కు, చిల్డ్రన్స్ పార్కును స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుయ్యాక 7.5 శాతం అటవీ విస్తీర్ణం పెరిగిందని, మరో 15శాతం పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లోకెల్లా ఎల్బీనగర్‌లో పార్కులు అత్యధికంగా ఉన్నాయన్నారు. గత నాలుగేళ్లలో 16 పార్కులను నూతనంగా ఏర్పాటు చేశామని తెలిపారు. చిన్నారులు, సీనియర్ సిటిజన్లు, మార్నింగ్ వాకర్స్‌కు అనుగుణంగా పార్కులను తీర్చిదిద్దామని వివరించారు. వివిధ కాలనీల్లో పార్కు స్థలాలు కబ్జాకు గురికాకుండా వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామ తిరుమలరెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యానాల కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు మల్లేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మల్లీశ్వర్‌రెడ్డి, భాస్కర్ సాగర్, మహిళా అధ్యక్షురాలు అంజలిగౌడ్, రాధిక, నాయకులు బోడ భిక్షపతి, ప్రసన్నకుమార్, స్కైలాబ్, లక్ష్మీపతి, నాగేశ్, బాలకృష్ణ, భాస్కర్‌గుప్తా, బాలూనాయక్, భాస్కర్, సత్యనారాయణ, శ్రీను, హార్టీకల్చర్ అధికారులు రాజ్‌కుమార్, మేధా పాల్గొన్నారు.



హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు





కోఆపరేటివ్ బ్యాంకు కాలనీలో మొక్క నాటిన ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద మొక్క నాటుతున్న కార్పొరేటర్ కే. నర్సింహారెడ్డి



సత్యదేవ్ ఎన్‌క్లేవ్‌లో దశాబ్ది పార్కును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్

## పార్కులను సద్వినియోగం చేసుకోవాలి

వనస్థలిపురం, జూన్ 6 : ఆరోగ్యం, ఆహ్లాదాన్ని పంచే పార్కులను సద్వినియోగం చేసుకోవాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ప్రజలకు సూచించారు. డివిజన్‌లోని సత్యదేవ్ ఎన్‌క్లేవ్‌లో నిర్మించిన పార్కును సోమవారం ఆమె ప్రారంభించి మట్లాడారు. ఈ పార్కుకు దశాబ్ది పార్కుగా నామకరణం చేశారు. కాలనీలో సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జంగయ్య, విజయభాస్కర్‌రెడ్డి, రామచంద్ర నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, మమత, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనాన్ని పెంపొందించాలి : డీసీపీ సాయిశ్రీ



నాగోల్‌లోని నవచైతన్య యువజన సంఘం భవన సముదాయంలో మొక్క నాటుతున్న ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ

మన్సూరాబాద్, జూన్ 19: హరితహారం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై విరివిగా మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఎల్బీనగర్ డీసీపీ బి. సాయిశ్రీ తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధిలోని నవ చైతన్య యువజన సంఘం భవన సముదాయంలో సంఘం అధ్యక్షుడు చెరుకు ప్రవీణ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ భూమిపై పచ్చదనాన్ని పెంపొందించడం వలన ఆక్సిజన్ శాతం పెరిగి మానవాళికి స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, నాగోల్ సీఐ వెంకటేశ్వర్లు, ఆ సంఘం ప్రధాన కార్యదర్శి స్వాతిన్‌గౌడ్, కోశాధికారి మధుగౌడ్, మాజీ అధ్యక్షుడు బద్దం కుమార్‌గౌడ్, చెరుకు శ్రీధర్ గౌడ్, మహేందర్‌గౌడ్, రమేశ్‌గౌడ్, బాబు, సాయి, నవీన్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

## కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల అందజేత



మన్సూరాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్న డాక్టర్ పులేందర్‌నాయుడు

మన్సూరాబాద్, జూన్ 19: కేసీఆర్ కిట్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న ప్రతి గర్భిణికి ప్రసవ సమయంలో రెండు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేయనున్నట్లు మన్సూరాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్ పులేందర్‌నాయుడు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన్సూరాబాద్ ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేసి మాట్లాడారు. గర్భం దాల్చిన మొదటి రెండు నెలల్లోపు ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రవికుమార్ పాల్గొన్నారు.

## అర్చకులంతా రథయాత్రలో పాల్గొనాలి

**• ధ్యానాంజనేయస్వామి ఆలయ ఈఓ శ్రీనివాసశర్మ**

చంపాపేట, జూన్ 19 : తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ పిలుపు మేరకు అర్చకులంతా రథయాత్రలో పాల్గొనాలని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి ఆలయ ఈఓ ఎం. శ్రీనివాసశర్మ పిలుపునిచ్చారు. సోమవారం ఆలయ అర్చకులు అంబయ్య, సంతోశ్‌శర్మతో కలిసి ఒక సంయుక్త ప్రకటన చేశారు. తెలంగాణ అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అర్చక ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం అర్చక రథయాత్రలు నిర్వహించాలని పేర్కొన్నారు. కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి ఆలయ పరిధిలోని అర్చక ఉద్యోగులు రథయాత్ర నిర్వహించి సీఎం కేసీఆర్ పేరిట ఆలయాల్లో పూజలు చేయాలని తెలిపారు.

## సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు



అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న హయత్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ టి.రఘు

హయత్‌నగర్, జూన్ 19 : ఈ విద్యా సంవత్సరం స్కూల్, కళాశాల విద్యార్థుల సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని హయత్‌నగర్ ఆర్టీసీ డిపో–1 మేనేజర్ టి.రఘు తెలిపారు. సోమవారం అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని అవంతి ఇంజినీరింగ్ కళాశాలను డిపో మేనేజర్ సందర్శించి విద్యార్థులతో చర్చించారు. కళాశాల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని, విద్యార్థులు పుట్‌బోర్డు ప్రయాణం చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో అవంతి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులంలో.. హరితోత్సవం



ముషీరాబాద్ బాలురు – 1 గురుకుల పాఠశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

మలక్‌పేట, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెడ్డి కాలనీలోని ముషీరాబాద్ బాలురు–1 గురుకుల పాఠశాలలో సోమవారం తెలంగాణ హరిత ఉత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులంతా పండ్లు, పూల మొక్కలు నాటాలని స్ఫూర్తిని చాటారు. అనంతరం విద్యార్థులకు హరిత హారం ప్రాముఖ్యతపై ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.నర్సింహ, జూనియర్ లెక్చరర్లు, ఉపాధ్యాయులు రవికుమార్, లింగస్వామి, వెంకన్న,బాల్‌రాజ్, శ్రీనివాస్, పీఈటీ వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు.